ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవాలు

ఆదివారం 9-2-1964

సీరియల్ నవల:

రంగపతి

గతవారం తరువాయి

రాత్రి తొమ్మిది గంటలయింది. శ్రీనివాసమ్మ మేడమీద శంభుడికి, శశాధరుడికి రెండు మంచాలు వేసి పక్కలూ అవీ వర్దిపోయింది కింద వరండాలో జూలీ శ్రీనివాసమ్మా మంచాలు వేసుకున్నారు. చాలిమడేలు కూడా పైన జాపవేశారు. కుక్క వడ్డుకుకే అరుగు ఖాళీగా ఉంది కుక్క ఇప్పుడు లేదు! పట్టా మాత్రం చుట్టి మూలకు నెట్టబడి ఉంది. జూలీ శ్రీనివాసమ్మలు శంభుడూ, శశాధరుడి కోసం యెదురు చూశారు ఎంత సేపటికీ వాళ్ళు రాలేదు. ఇక రారేమో వాళ్లు అన్నది జూలీ రాత్రి పదిగంటలకు శంభుడు ఒక్కడే వచ్చాడు. "ఏమి అబ్బాయీ ఇంత అలస్యం:గావచ్చావు శశాధరుడు ఏడీ" అన్నది శ్రీనివాసమ్మ "శశాధరుడు రానంటుబ్బాడు అత్తయ్యా, వాడు లేకపోతే నేను మాత్రం ఎట్లా వచ్చేది" అన్నాడు శంభుడు "ఏమి. ఎందుకురావడం లేదు"

"ఏమో ఒంట్లో బాగోలేదట"

"అందుకనే గాబోలు పలహారం మధ్యలోనే లేచిపోయాడు" "రోజూ రాత్రిపూట. పాడుతూ ఉండేవాడు. ఇవ్వాళ పాటకూడా వినిపించలేదు" అన్నది జూలీ "వాడు అంతే లే. [illegible] మనగడీమకు పోతాడు. [illegible] ఇటాంటివి వచ్చవు "అందరూ నీకన్నా వెనే ఎందుకుంటారు? నీవు [illegible] చేయకుంటే రకం"

"[illegible] ఖచ్చితంగా గురిగిరు కట్టుకుంటాలి" "మరి నీవు కూడా వేళకాలా" అన్నది శ్రీనివాసమ్మ. "అదే ఆలోచిస్తున్నాను. వాడిని వదిలి పెట్టి ఎలా ఉండను. వాడికి ఒంట్లో బాగోలేకపోతే వాడికి బాగోపోతే నాకూ బాగు దడు"

"సరి సరి ఇది మరీ బాగుంది, శశాధరుని బాగోని వన్నీ నీకూడా బాగోవా ఏమిటి? ఎందుకుగాని బావా! ఇవ్వాళ ఇక్కడే పడుకో కాలాలంటే మామ్మా నేనూ కూడా పైన వేసుకుంటాము"

"మీరు అక్కరేదలే కాళిమడేలు ఉంటాడుగా మేమిద్దరం పడుకుంటాము." నిర్మొగమాటంగా అన్నాడు శంభుడు జూలీ ఏమీ మాట్లాడలేదు శంభుడూ మడేలూ ఇద్దరూ పైన పడుకున్నారు. శంభుడు పైకి తన్ను మీద అడుగు పెట్టగానే దక్షిణవైపు కిటికీలోనించి ఒక గాలి అల రేకాణి చెట్లమీదనించి వీచి అతని మూర్ఛనే దిగ్భ్రమనిలో పిండివేగింది. పడుకున్న గంటసేపటి వరకు లైటు వతి చిన్నది చేసుకుని ఇంచుకున్నాడు లైటు కాంతికి నిద్దర పట్టలేదు లైటు ఆర్పివేశాడు లైటు ఆర్పివేసిన తరువాత కూడ నిద్రపట్టలేదు కొత్త చేసి వడ వల్ల కాబోలు వళ్ళంతా మడేలు గురకలు పెట్టి నిద్రపోతున్నాడు. శంభుడు ఏమీ తోచక రెండు తుమ్మాడు

శ్రీనివాసమ్మ జూలీతో అన్నది "శంభుడు నిద్ర పోవడ లేదు మంచి నీళు పెట్టలేదనుకు టామ ఒక చెంబూ, గ్లాసూ అక్కడ పెట్టారా జూలీ"

జూలీ గ్లాసూ మంచినీళ్ల చెంబూ పట్టుకుని శంభుడు పక్క వదకు వచ్చింది

"నీరు ఇప్పుడు వచ్చావు" అన్నాడు శంభుడు "మంచినీళు తెచ్చాను బావా" అన్నది జూలీ "సరే అక్కడ పెట్టు"

"పక్క కుదిలించా బావా;"

"దోమలు కుడుతున్నై"

"ఈ కిటికీ కూడా తీసుకో" అని జూలీ యా గ్రేపు కిటికీ తెరిచింది.

"ఇ కేమైనా బావాలా"

"అక్కరేదు"

"పెడతుంటావా"

"అ.. పెడుతున్నాను"

జూలీ చెట్టు ఒక్కొక్కటే దిగి మెల్లగా [illegible] అడుగులు వేసింది మెట్లు కాళ్లను లాగి పట్టినట్టు జూలీ ఒక అడుగుపైకి ఒక అడుగు క్రిందకు వేసి నిలబడింది మెట్ల మధ్యలో కి వచ్చి కూడా మళ్లీ శంభుడి బావదగ్గరకు వెళ్లి శశాధరాలో అడుగుదాము అమ్మంది మెడమీదవరకు వచ్చిన లాంతరు వుప్పులు రెండు చిరిమి పైకి గిరాటు వేసింది. ఒక వుప్పు శంభుడి మీద పడ్డది కూడా. శంభుడు ఏమిటో పడుతుదని పక్కమీద కూర్చొని వెళిశాడు. మళ్లీ పడుకున్నాడు. జూలీ మళ్లీ వెనక్కు తిరిగి "శంభుడి బావా"

అన్నది. శంభుడు "ఊ...." అన్నాడు జూలీ పైకివచ్చి మళ్లీ శంభుడి బావకు పక్కఆదీ ఎలాఉందో అడిగి పోదామనుకుంది శంభుడు ఏమీ కదలకుండా పడుకున్నాడు అప్పటికే చాల ప్రొద్దు పోయింది. పై మెట్టుమీద వేసిన జూలీ అడుగు అ ప్రయత్నంగా క్రింద మెట్టు మీద పాలిపడి. రెండు తుమ్మెదలు ఆమె చెవుల్ని చుట్టుకుటూ గుర్రగుబా మోగుతున్నాయి. జూలీ ఆ రెండు తుమ్మెదల్నూ తరుముతూ వచ్చి శ్రీనివాసమ్మ పక్కవద్ద మంచుంది. శ్రీనివాసమ్మ ఎప్పుడో నిద్రపోయింది బాగా వరణం విశ్వస్థంగా ఉంది. జూలీకి ఏమీ తోచలేదు అప్పుడే పడుకుని చేవేదే ముంది? శంభుడు బావను ఇంకొంచెం సేపు కవ్వించిబా బాగుండుమ తలవెంట పడిన రెండు తుమ్మెదలూ మెట్ల పై కెక్కుతూ ఘీంకారం చేస్తున్నాయి. ఆ ఘీంకారం వెంబడే జూలీకూడా మెట్ల పై కెక్కింది [జూలీకి ఖుడి పక్క వద్దకు వచ్చి మంచుంది శంభుడు ఎప్పుడో నిద్రపోయాడు జూలీకు మళ్లీ

దుర్గానంద్

ఏమీ తోచలేదు. తుమ్మెదలు పువ్వుల మీగెమీదకు వెళ్లి ఒక పువ్వులో పడుకునై జూలీ దిగివచ్చి శ్రీనివాసమ్మ పక్కలో పడుకుంది.

నిజం చెప్పాలంటే శంభుడికి ఆరాత్రి భయమూ వేయలేదు కొత్తా లేయలేదు చాలప్రొద్దుపోయేంత వరకు అతడు శశాధరుణ్ణి గురించే ఆలోచిస్తున్నాడు శశాధరుడు ఇవ్వాళ అన్నంకూడా తిన లేదు పాటపాడలేదు. ఎందుకో నీరసంగా ఉన్నాడు. ఈ రాత్రి ఒంటరిగా వచారు మంచమీద పడుకొని ఉంటాడు వాడిని వదలిపెట్టి నేనే దుక్కుడికి వచ్చాను. అత్తయ్య అదినప్పుడు ఏదోమాట చెప్పి తప్పుకుంటే పోయేది. అత్తయ్య వదిలి పెట్టి బా జూలీ వదలి పెడుతుందా యేం దానికి ఎక్కడలేని భయం పోనిలే మగవాళ్లు లేరు వీళ్లు నేను లేకపోతే నిద్ర పోయే వాళ్లు కాదేమో వని మనుష్యుకు ఒక విధంగా సమాధానం చెప్పుకున్నాడు శంభుడు

తెల్లవారు ఝామున ఐదింటికే శ్రీనివాసమ్మ లేచి కనవూడ్పు మాటుంది తల్లి లేచిన గంటకు జూలీ లేచింది. బావ ఇంకా లేవలేదుగాబోలు చూచిరావా అమ్మా!" అన్నది జూలీ బావ ఎప్పుడో వాకిలే ముందే లేచి వెళ్లిపోయాడు "శ్రీనివాసమ్మ అన్నది.

శంభుడు పాలుగిందికి లేచి కశాధరుడు పక్కలో పడుకున్నాడు కశాధరుడు ఉదయాన్నే శంభుడు తన మంచంమీద పడుకొని ఉండటం చూచి విస్తుపోయాడు

"ఏమిరా నీవు రాత్రి మామయ్యగారింట్లో పడుకున్నావుగా" శంభుడు కళ్లు నులుముకు టూ ఆ....పడుకున్నా అని పక్కకు ఒత్తిగిల్లాడు. వాడికన్నులు మూతలు పడుతున్నాయి చాల బద్ధకంగా ఉన్నాడు. రాత్రి ఎప్పుడు నిద్ర పట్టిదో ఏమో తెల్లవారిం తరువాత ఎత్త దిదిలి చుకున్నా అమైకం పోలేదు

"మరి ఎప్పుడు లేచి వచ్చావు?"

శంభుడు సమాధానం చెప్పలేదు కాసేపు ఉండి నిద్ర మత్తులో మరీ "జూలీరా... జూలీవే" అనడంకశాధరుడు విన్నాడు.

"జూలీ .... నీళ తెంబు" అన్నాడు మళ్లీ నిద్ర మత్తులో శంభుడు కశాధరుడు ఈసారి ఆ మాటలు వినకు డా మౌనం తిన్నుకున్నాడు శంభుడు మళ్లీ కొంత సేపటి వరకు మాట్లాడలేదు కశాధరుడు మౌనం తిన్నుకుని కూడా వాడి పెదవుల వంక చూస్తున్నాడు.

....మరే జూలీ అన్నది....శంభుడు మళ్లీ ఏ మేమో అనబోయాడు కశాధరుడు ఇక ఈ ప్రశ్నాపాలు వినబుద్ధి పుట్టలేదు పక్కమీదనుంచి ఆమాంతంగా లేచి కాలవ గట్టుకు వెళ్లిపోయాడు

కశాధరుడు కాలవ గట్టుమీద ముఖం కడుక్కుంటున్నాడు శంభుడు లేచి కశాధరుడు కనిపించక సరాసరి కాలవ గట్టుపు వచ్చేశాడు. [illegible] మంచున్నా కశాధరుడు పలకరించనే లేదు

"ఎందుకు రాఅతడిగుబుగా" ఉన్నావు అన్నాడు శంభుడు.

"నీవు చెప్పాలా ఏమిటి" అన్నాడు

విసుగ్గా కశాధరుడు కశాధరుడు ఇంత విసుగ్గా ఎందుకున్నాడో శంభుడికి బోధ పడలేదు.

"నీవు రాత్రి మామయ్యఇంట్లో పడికు టివిగా"

"అదా సంగతి నీదగ్గర పడుకో లేదనా" మరి అత్తయ్య బలవంతం చేసి దిరా వాళ్లకు భయ.గా ఉందని మరే. జేసేది చెప్పుతప్పని సరై వెళ్లి పడుకున్నాను"

"పడుకోమనగానే పడుకోవడమేనా కొంచెం బుద్ధి ఉండాలిరా"

"అక్కడికి ఎంతో చెప్పి చూచాను కశాధరుడు ఒంట్లో బాగో లేదు వాడిని వదిలి పెట్టి రాలేను అని ఎ-తగానో చెప్పాను వినేటేనా మరీ జూలేవేరా"

"ఆ జూలీ పేరు వాదగ్గర ఎత్తబోకు అదంటే వాకు మంట"

"ఆదేంటిరా అలా అంటావు, జూలీ మంచిదని నీవే చెప్పావుగా"

"జూలీ మంచిదే. నీవూ మంచివాడివే. ఒరే శశా! నేను చెబుతున్నాను వాళ్ళింట వద్ద ఎప్పుడూనువు పడుకోకు

శంభుడు ఏమీమాట్లాడలేదు ఎప్పుడో మధ్యాహ్నాంవేళ పందవ తో అన్నాడట. "అమ్మాయి నేను తంజావూరు వెళుతున్నాను"అని తానిఅపిల్లి అమాటనుపట్టి చుకోలేదు కశాధరుడు తంజావూరు వెళ్ళాడనివిందబాబికి తెలుసు తానీ ఎప్పుడు వెళ్ళాడో, అది ఎంత దూరంలో ఉందో దాని నిప్పుడు చెప్పకోవడం నిజ గానే ఒక సమాధానా ఉంటుంది. వారు ఇవ్వాళే తంజావూరు వెళ్ళేత కొంచెం మునిగిన పని ఏమి వచ్చిందని ఎదురుకుంటారు? వాడికి జూలీ మీద శంభుడి మీద, తాతగారి దొడ్డిమీద పట్టరాని కోపం వచ్చింది తనకు పనిమీద ఎంతోకోపం వచ్చింది తనను ప్రేమించిన వాళ్లందరూ ఇప్పుడు ఈ సరేచుకుంటున్నారు. వాళ్లమ్మ కూడా ఇదివరకు ప్రేమించినట్టు ఇప్పుడు ప్రేమించడం లేదు చివరకు శంభుడు కూడ ప్రేమించడం లేదు మొదటి రోజుల్లో తను పాడుతున్నప్పుడు ఎంత మంది చుట్టు మూగే వాళ్ళు! ఇప్పుడు తన పాటను వట్టించుకునే వాళ్ళు కూడా లేకుండా పోయారు బయటా పాట కూడా పాతదయి పోయిందేమో! వస్తువులు వ్యక్తులు. గుణాలు మరీ ఇంత చప్పున పాతబడిపోతుంటే ఎలాగు! మనిషి ఎప్పటికప్పుడు కొత్తగా ఎలా ప్రతకగలడు! అవలు పాతబడిన పాటను తన మండీపీ అవతల విసరిపేద్దామా అనుకున్నాడు. కాని కశాధరుడు పాట మండి తనను వేరుచేసుకోలేదు. ఏమీ తోచనప్పుడు ఎక్కడో ఏకాంతంలో కూర్చొని కశం విప్పి పాడుతుంటే తనహృదయం ఉప్పొంగి పోయేది. నిరాశల్ని ఎన్నింటినో అతడు పాట పాడి తెదరగొట్టుకునే వాడు. పాటలేక కశాధరుడు ఎందుకు! పాటను విడిచి పెట్టి తాను జీవించగలడా! తాను

(మిగతా 4వ పేజీలో)



వ్యధిత హృదయాలు

(ప్రసిద్ధి చెందిన డాక్టర్ రామానంద్ బంగళా డాక్టరుగారి అమ్మాయి శారద కూర్చుని మానవత్రిక చదువుతూ వుంటుంది పనిమనిషి ధనియా ప్రవేశం)

ధనియా:— పదమ్మా. బాబుగారు చాలాసేపటిమంచి కూర్చున్నారు

శారద:—కువ్వు పద. నేను ఇప్పుడే వస్తున్నా.

ధనియా:— లేదు. మీరు బాతో మాటాలు, బాబుగారు పొంటిమీద కాకుండా ఎందుకు పలకరిస్తారని నన్ను కొప్పడుతున్నారు.

శారద:— అబ్బ మధ్యలో మాట్లాడకు. ఒక్క అరపేజీ మిగిలింది నువ్వు అక్కడికి వెళ్ళేటప్పటికి నేను వచ్చేస్తా.

ధనియా:— రాత్రింపగళ్ళు చదువేబా. తరవాత చదువుకోగూడ దమ్మగారూ?

శారద:—అబ్బబ్బ! ఇంత సేపూ నీతో మాట్లాడుతూ కూర్చోకపోతే ఈ కథ పూర్తయిపోయేది. నువ్వు పద ధనియా.

(రామానంద్ ప్రవేశం)

రామానంద్:— అమ్మా శారదా. పనిమనిషి వెందుకు కొప్పడుతావు? నేను రోగులను చూడటానికి వెళ్లాలి. కాస్త చల్లబడిపోతోంది. ఉదయం ఖాళీగాఉండే కొంచెం సేపయినా నీతో మాట్లాడటం కుదరదు. మీ అమ్మ చాటిపోయింది. బాబు....(ధనియాతో) నువ్వు వెళ్ళి కాఫీ చేసుకురా

ధనియా:—అట్లాగేబాబూ వెళ్తుంది)

రామా:— అబ్బ! తల్లి బాధ్యతను కూడా తండ్రే తీర్చటం ఎంత కష్టమైన పని!

శారద:— కోపంవచ్చిందా బాబ్బా?

రామా:— లేదమ్మా. నా వయస్సు పెరిగిపోతోంది, యేటేటడ్డు చెట్టులాంటి పరిస్థితి నాది. ఎప్పుడు కొట్టుకుపోతుందో ఏమో! కుమ్మేమో నా కాళ్ళ గమనించు.

శారద:—బాబ్బా మీరు ఇలా ప్రాక్టీసు మా వెయ్యగూడదూ?

రామా:—మనిషి తన కర్తవ్యాన్ని ఆఖరి ఘడియ వరకూ నిర్వర్తించాలమ్మా.

శారద:—ఒక కథ చదువుతూ కూర్చున్నా బాబ్బా ఇకెప్పుడూ మీకు కష్టం కలిగించను.

రామా:—ఊ. నీరూ మరవించిన ఎకథేమిటమ్మా?

శారద:—వీరో కథలే బాబ్బా (కొంచెం ఆగి) ధనియా ఇంకా రాలేదు. చూసొస్తా.

రామా:—మాటమార్చేస్తున్నావా! ఆ కథేమిటో వస్తుకూడా వినవి. ఎవరు వ్రాశారు?

శారద:—చంద్రశాంత అని ఎవరో స్త్రీ రచయిత.

రామా:—కథ పేరు?

శారద:—"భేదం"

రామా:—ఊ.

శారద:—బాలా పెద్ద కథబాబ్బా బాధతో కూడుకున్నది.

రామా:—కథంతా వద్దులే రచయిత ఉద్దేశం ఏమిటో చెప్పు.

శారద:—ఉద్దేశం ఏమీ వ్యక్తం చెయ్యలేదుకాని బాకర్తం అయినంత వరకు 'ఒక మనిషిలోను రెండువదనిషి లోను భేదం ఏమీలేదు. చిన్న, పెద్ద, ధనవంతులు, పేదబాళ్ళు అన్న తేడా మనిషి సృష్టించాడు. మనిషి మీద పేటికి ఉరిగిన అశ్యాశాలాలన్నీ మనిషి చేసినవే' అని ధ్వనిస్తోంది బాబ్బా.

రామా:—శిష్యగా హృదయానికి గుచ్చుతూనే మాటే చెప్పాదమ్మా కాని ప్రసంగం అర్థం చేసుకోవద్దూ!

* * *

(శారద బంగళాలోని తోటలో కూర్చుని వుంటుంది ఇంతలో అడ్వకేట్ కొడుకు శ్రీధర్ వస్తాడు.)

శ్రీధర్:—నమస్తే!

శారద:— (ఉలిక్కిపడి) ఎవరు? ఆరె మీరా! రండి.

శ్రీధర్:—దగ్గరలోవున్నా మీరు అభివందనలు పంపించారు. అదంతా ఎందుకు. స్వయంగానే వెళ్ళి అభివందనలు తెచ్చుకుంటామని వచ్చాను.

శారద:—కంగ్రాచ్యులేషన్స్ ఇక ఏం చేదామనుకుంటున్నారు?

శ్రీధర్:—జీవితమంతా కూర్చుని ఖర్చుపెట్టినా తరగనంత డబ్బాగారే పంపాదించారు. నాని బాబ్బాగారిలాగే అడ్వకేట్ అవ్వాలని వుంది.

శారద:—ఎందుకు?

శ్రీధర్:—డాక్టర్, అడ్వకేట్.

అనువాదం:—

కలగర సాంబశివరావు

విశ్వద్దరే జీవితంలో ఎడ తెరిపి లేకుండా పంపాదించగలరని బా ఊహ రోజుకు వంద, అయిదువందలు. వెయ్యికూడ పంపాదించగలరు దీనికి మీ బాబ్బాగారు మా బాబ్బాగారే ఉదాహరణ.

శారద:—ధనియా (పిలుస్తుంది.)

ధనియా:—వస్తున్నాబమ్మా.

శారద:—కాఫీ తీసుకురా.

ధనియా:—అలాగేనమ్మా.

శ్రీధర్:—శారదగారూ మీరు రోజంతా పంచేస్తారు?

శారద:—చెయ్యకూడదని ఏముంది? ఉదయాన్ని పాయంత్రం, పాయంత్రాన్ని ఉదయం చేస్తాను.

శ్రీధర్:—గుడ్ వెరీగుడ్ (నవ్వుతాడు.)

(ధనియా ప్రవేశం)

ధనియా:—అమ్మా!

శారద:—ఏం?

ధనియా:—ఎవరో డాక్టరు గారిని కలవాలని వచ్చారమ్మా.

శ్రీధర్:—ఎవరైనా బాపేమెంబేమో

(మిగతా 4వ పేజీలో)

ఆకాశం నల్లగా ఎందుకు ఉంటుంది?

ఆకాశం నల్లగా ఎందుకుంటుంది? దీనికి సహజంగా వచ్చే సమాధానం, చంద్రుడు లేనిరాత్రి మినుకు మినుకు మనే నక్షత్రాలనుంతి తప్పనిసరి వుండదు గనుక, అని కానిదాని వ్యవహారం అంత సామాన్య మైనదికాదు. ఎందుకంటే విశ్వం అనంతమైనది. నక్షత్రపూరిత మైనదిఅనిఅవంఖ్యాకములైనగు పులుగా వుటాయి గనుక, వాటికాంతి మార్మ్య కాంతితో సమానంగావుండి వుండాలి. అదీగాక నక్షత్రాలనుండి ప్రసారిత మయ్యే వేడివల్ల భూమియొక్క ఉష్ణోగత కూడా చాలా ఎక్కువగావుండి వుండాలి. వాస్తవానికి అదేమీ జరగడం లేదు. ఎందుచేత?

పై ప్రశ్నకు సమాధానము ఇటీవలనే తెల్సుకోబడినది. నక్షత్ర సమూహాలు భూమునుంచేశాక ఒకదానినుంచి ఒకటి కూడా దూరము అయిపోతున్నాయి. ఈ పని చాలా వేగంగా కూడా జరుగుతుంది. కాంతినిచ్చే వస్తువు కంటే దూరం అవుతున్న కొద్దీ దానినుంచి వచ్చే కాంతి కిరణాలు బలహీనంగా ఉంటాయి. వాటితో వచ్చే శక్తి (Energy) తక్కువగా ఉంటుంది ఇలా జరగేదాన్ని డాప్లర్ షిఫ్ట్ (Doppler Shift) అంటారు.

అంతేగాక మనకు తెలిసిన కొన్నివేల నక్షత్రాలు. నక్షత్ర సమూహాలు వెయ్యి కోట్ల సంవత్సరాల క్రితం పుట్టాయని అంచనాలు తెల్పుతున్నాయి మనకు

ఐగోర్ నోవికోవ్

ఎంతో దూరంలో వున్న కొన్ని నక్షత్రాల కాంతి భూమికి రాలేదు. అందుచేత దూరపు నక్షత్రాల నుండి వచ్చే కాంతి శక్తి (ఎలెక్ట్రోమేగ్నెటిక్ శక్తి) చాలా తక్కువగా వుంటుంది.

నక్షత్ర మండల రోదసీలో ఏమిజరుగుతోంది?

శాస్త్రజ్ఞులకు మరో సమస్య కూడా పరిష్కారం కాలేదు. అదేమిటంటే నక్షత్ర మండల రోదసిలో ఒక ఫ్రీక్వెన్సీ గల కాంతి శక్తి ఎంత వుంటుంది. వివిధ ఫ్రీక్వెన్సీలలో ఆకాశం ఎంత వలువు వుంటుంది అనే దాన్ని గురించి పోలియట్ విజ్ఞాన శాస్త్ర ఎకాడమీకి చెందిన ఖగోళ భౌతిక శాస్త్ర పరిశోధనాలయంలో ఇటీవలనే కొంత పరిశీలన జరిగింది.

నక్షత్ర మండల రోదసి శూన్య ప్రదేశం కాదు. దానిలో అణువులు, వాయువులు. అయస్కాంత మండలాల మూలంగా పరుగెత్తే కాస్మిక్ రేణువులు అన్ని దిక్కుల నుంచి వస్తూయాత్రాలు నేస్తూ వుంటాయి. ఈ వాతావరణం అంతటి మంచి కాంతి కిరణాలు, రేడియోతరంగాలు ఇతర ఎలెక్ట్రోమేగ్నెటిక్ రేడియోషన్ వస్తూరి చుట్టూ వుటాయి. ఈ రేడియేషన్ నక్షత్ర మండలంలో జరిగే క్రమ విధానాలన్నిటినీ నడిపించుతూ వుంటుంది.

దూరపు రోదసీ నుంచి వచ్చే కాంతి

పై పరిశీలనమట్టి చూస్తే దూరంగా వుండే నక్షత్ర సమూహాల మండి మనకు వచ్చే కాంతి, మన భూమి వున్న నక్షత్ర సమూహాపు కాంతిలో ఒక చిన్న భాగమే అ.. వుటుంది.

దూరపు రోదసి నుంచి వచ్చే కాంతి మళ్లీ మీటరులో కొన్ని వేల వంతు పొడవుగల ఇన్ ఫ్రారెడ్ కిరణాల రూపంలో వున్నట్టు తోస్తుంది.

నక్షత్ర మండల రోదసిలో అణువులుంటాయి. అవి నక్షత్ర కాంతి వల్ల వెలిగించకబడకపోతే వాటి ఉష్ణోగ్రత 273 సెంటిగ్రేడ్ డిగ్రీలకు దగ్గరలో వుంటుంది. కాని ఆ అణువులను నక్షత్ర కాంతి వెలిగిస్తూ వుంటుంది. దాని వల్ల వాటి ఉష్ణోగ్రత సది డిగ్రీలు పెరుగుతుంది. ఈవిధంగా వేడెక్కిన అణువులు కనబడని కాంతిని వ్రసరిస్తాయి ఆ కాంతి వహోయంతోనే నక్షత్ర మండలంలో వున్న ధూళిని చూడగల్గుతున్నాం.

ఈ విధంగా వేయబడిన లెక్కలన్నీ పరిపూర్ణమైనవేనని పరిశీలన చాలా రుజువైతే, విశ్వం ఎలా ఏర్పడిందో? దాని పరిణామం ఏమిటి? అనే సమస్యలు పరిష్కరించడానికి ఖగోళ శాస్త్రజ్ఞులకు తోడ్పడతాయి.

స్కెచ్

'తీరని కోరిక'

గదిలో దీపం మసకగా వెలుగుతున్నది నిమిషాలు గడచిన కొద్దీ దీప కాంతి నూనె తరగిపోతూంది కళ్ళమసకగా దీపం శాంతి విహీనమై పోతున్నది.

గదిలో వో మూల మంచంలో మూలుగుతున్నది పవిత్రమ్మ నీరసంతో దగ్గుతున్నది. ఆయాసంతో మూలుగుతున్నది నీరసం, ఆయాసం, దగ్గు ఆమెను వలివివేస్తున్నాయి. శరీరం నిండా దుప్పటి ముసుగుపెట్టి పడుకున్నది.

గుడ్డిగా వెలుగుతూన్న దీపముదు కూర్చుని చదువు కుంటున్నాడు సుధాకర్.

"విజయా! విజయా!" దగ్గుతెరలను ఆపి ప్రయత్నంమీద ఆపుకుంటూ పిలుస్తున్నది పవిత్రమ్మ.

"ఇంకా రాలేదమ్మా!" చెమ్మదిగా జవాబిచ్చాడు సుధాకర్.

"ఇంకా రాలేదూ? చాలా రాత్రయిందికదూ! మరి చిన్నక్కయ్య ఏం చెస్తుంది బాబూ?" దుప్పటిదీసి సుధాకర్ ను ప్రశ్నించింది పవిత్రమ్మ.

"గుమ్మంలో కూర్చుందమ్మా!"

"ఒక్కరే అక్క తోడేమీ వెళ్ళలేదా?"

"అక్కయ్య గురించి ఎదురుచూస్తున్నది."

పవిత్రమ్మ కనుకొలుకుల్లో నీళ్ళు నిండాయి.

సుధాకర్ మంచందగ్గరకి కొచ్చాడు. "ఎందుకమ్మా ఏడుస్తున్నావ్ ఇలా?"

"లేదు బాబూ! ఏడవటంలేదు! నువ్వు కుర్రవాడ! "ఉలికిపడ్డే దుఃఖాన్ని మింగి విషాదంగా నవ్వింది పవిత్రమ్మ. "వరేగావి చిన్నక్కయ్య ఇంకాగుమ్మంలోనే కూర్చొనుందా?"

"లేదమ్మా. వంటింట్లోకెళ్ళి చదువుకుంటుంది."

"చదువు కొంటుందా! అన్నం తిన్నాదా బాబూ? నీవూ చిన్నవాడ్వా?"

"లేదమ్మా! పెద్దక్కయ్య లాగానే తింటాగా!"

గదిలో నిశ్శబ్దం ఆవరించింది. తిరిగి పవిత్రమ్మ దుప్పటిపైకి లాగుతూ పడుకుంది సుధాకర్ మంచం ప్రక్కన వేలిమీద బాగా వరచుకొనివడుకున్నాడు నూనె లేక కొడిగట్టిన దీపంఆరిపోయింది గదంతా చీకటితోనిండిపోయింది. లలిత కిటికీలో కూర్చొని అక్కయ్యకోసం విరీక్షిస్తున్నది.

"విజయా! విజయా!"మూలుగుతూ దిగ్గలగా పిలిచింది పవిత్రమ్మ జవాబు లేదు చుట్టూరాచూసింది చీకట్లో కటిక వేలిమీద సుధాకర్ పడుకొని ఉన్నాడు. పోలీసు వేషన్ లో పది గంటలు కొట్టారు పవిత్రమ్మ కళ్ళు మూసుకుంది. మనసులో ఆవేదనలు పైకి ప్రళయంజరిగిన వి జయ వదనం చూడగానే హృదయ వేళాలు జారిపోయాయి తల్లి కళ్ళవెంట నీళ్ళు రావడం చూసిన విజయ "ఏడుస్తున్నావా అమ్మా! ఎందుకమ్మా! ఆరవిందుండి నీళ్ళు-"తల్లి చెక్కిళ్ళమీదుగా జారుతున్న కన్నీళ్ళను మృదువుగా తుడుస్తూ అంది.

"అమా! విజ్జీ! మేమాకా నీ వెంట వడ్డామమ్మా! నీరక్త మాంసాలను కోసుకు తీసుకున్నామమ్మా! నీకు మళ్ళ కాంతులు ఎప్పుడు అభిస్తాయమ్మా?" అన్నది పవిత్రమ్మ.

"అమ్మా! అవేమాటలు! నీరక్త మాంసాలు ధారవోసి మమ్మల్నిచక్కగా కాపాడి నీవు అమ్మవు కావమ్మా దేవతవు" అన్నది విజయ.

"కాదమ్మా! కాదు! పర్వతమాలు అనుభవిస్తున్నావ ఈ వయస్సులోనిన్ను బాధ పెడుతున్నామమ్మా! అటుచూడు తమ్ముడు నిరోనం చూసి చూసి ఎలా విడురపోతున్నాడో! చెల్లాయి నీ చూడమ్మా! బాకోపం ఎలా బేలగా చూస్తాందో? అ కాని ఆనందాన్ని దూరం చేస్తున్నామమ్మా! నీవు లేకపోతే మా అందరి గతి ఏమిటమ్మా! ఒక్కొక్కరం వీధులో ....."

"అమ్మా! ఇంక చిన్నపిల్లవమ్మా! ఆవమ్మా!" అరచింది విజయ "అమ్మా! ఇప్పుడుబాకేం కష్టంవచ్చింది చెప్పు? పూర్తికే తలచుకొంటూ బాధపట్టం ఎందుకమ్మా? గుండె నిబ్బరంచేసుకొని ప్రశాంతంగా నీ! ఇప్పుడే నాకుమంచంతస్తుంది. ఇందులోనే ఆనందం ఉందమ్మా నాకు అన్న యోధుంటేనే మనస్థితి ఇలా ఉండేదా? బాబా ఇప్పుడు మనకేకష్టం వైనం చెప్పు. ఇవాళ నువి ఎక్కువగా ఉండడం వల్ల మేకపురుగారు ఓవర్ టైం చేయమన్నారు. అందుకే నేను రాకపోవం అవస్యం అయింది. నే ఉన్నాగాఅమ్మా! విశ్రాంతి లేకుండా శాంతిగా ఉండమ్మా! అంటూ తల్లిని ఓదార్చి సుధాకర్ను లేపి వంటింట్లోకి తీసుకెళ్ళింది. పడేళ్ళ తమ్ముడికి, పదేళ్ళ చెల్లెలికి, తయారుచేసి తల్లితో బాధపడుతూన్న తల్లికి, రాత్రి పదకొండు గంటలవేళ అన్నంపెట్టి పక్కలు వేసి వాళ్ళను పడుకోబెట్టి, అమ్మకు మందిచ్చి, విరోచనిచ్చి, కాళ్ళ మీద పడుకున్నది విజయ. ఎంత సేపటికి నిద్ర రావడంలేదు. మనసులో ఏవో వింత వింత ఆలోచనలు-"నిశ్శబ్ద! ప్రత్యేక మన స్వాతంత్ర్యంగల కాలేజ్ వచ్చిన తనకోటి పైపిస్టు-ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటాడు. ఎవరితో మాట్లాడడు. తమ అక్కతో మాట్లాడుతున్నంత సేపు మనసులో ఏదో ఒకరు బాధపడటం తప్ప చూడలేదు. ఒకరి కష్టాల్లో పాలుపంచుకోవడం అయితే ఒక పోయంచేయ లేక పోయాడు పాపమూతి చూపిస్తూనంటాడు. మయిన వ్యక్తిత్వంతో పరామర్శిస్తుంటాడు. తనకు చెబుతాడు. తనతో గంటల మాట్లాడితే విసుగనివింతదనం తనకు కూడా అంతే! అతడొక్క ఆఫీసుకు వెళిపోతే తనకేదో వెలితిగా ఉంటుంది. ఆరోజు భారంగా దొర్లిపోతుంది. ఎందుకో తన మనస్సు అతని కోసం అంతగా ఆరాట పడుతుంటుంది.

ఆఫీసుకెళ్ళి కుర్చీలో కూర్చొనగానే "నిన్న మీరు ఆఫీసుకు రాలేదు మడి? ప్రశ్నించాడు విశ్వం"

"అమ్మకు జ్వరం తీవ్రంగా ఉన్నవల్ల రాలేకపోయానండీ" మూలుగులుగా సమాధానమిచ్చింది విజయ.

"కనీసం వాకైనా చెప్పలేదేమండీ" అన్నాడు విశ్వం.

విజయ మౌనంగా ఉండిపోయింది.

"సాయంత్రం కాలువ గట్టుమీదికి మీకాయకు వెడదాం వస్తారా?"

"అలాగే వండీ!" అన్నది విజయ.

విజయ పైపు చేస్తున్న దేశాలు మనస్సంతా తల్లిమీదే అగ్నమై ఉంది

పాయంత్రమయింది. విశ్వం విజయ కాలువగట్టుమీద నడుస్తున్నారు. కాలా దూరం వరకు ఎవ్వరూ మాటాడలేదు. కొంత దూరం పోయాక "ఇక్కడ కూర్చుందామా?" అన్నాడు విశ్వం.

ఇద్దరూ కూర్చున్నారు పచ్చని గడ్డిమీద.

విజయ నిశ్శబ్దంగా ప్రవహిస్తున్న నీళ్ళలోకి చూస్తున్నది

"విజయా!" అన్నాడు విశ్వం చెమ్మదిగా

విజయ ఉలిక్కి పడింది విశ్వం అతని పిలవడంతో "ఏమండీ" అని మాత్రం అనగలిగింది.

"నీతో చాలా రోజులనుండి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను." అన్నాడు విశ్వం.

"ఏమిటది చెప్పండి? "అంది విజయ ప్రశాంతంగా,

"నిన్ను ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను నీలోని చీకటిని పారద్రోలి వెలుగును సృష్టించాలని నా అభిలాష" అన్నాడు విశ్వం.

విజయ ఆ పాదమ్ము ప్రాణం పడిపోయింది "ఎంతమాటన్నావు నాన్నా-నీ ఏమీ తెలుసుకోకుండానే మీరెంత దేశారు?" అంది విజయ

"నిన్ను పూర్తిగా అర్థంచేసుకున్నా విజయా!"

"దమ్మిలాలి' విశ్వ-గారూ! మాతాంగ్రహిస్తుంటే [illegible] అంది విజయ ఆ మాటలు అటు విజయ కళ్ళల్లోనుండి అశ్రువులు జ

రంగవతి

(శివ పేజీ తరువాయి)

తంజావూరు తప్పకుండా వెళ్ళాలి. అక్కడ సంగీతం నేర్చుకోవాలి విద్యాంసుడై రాజాలి దేశం నలుమూలల నుండి సభ్యజాతి. అవ్వే బాలు, పూల దండం జారు పరీక్షగా వళలో తల ఊగించుతూ జాగాలాడుతూ చేస్తుంటే, తన ప్రక్కన వంతపాడుతూ జారువేసే వింగతులు అందరూ లేక పక్క వాద్యగాండు) వతమాన మవుతూ ఉంటే కోకిల కరతాళ ధ్వనులతో వళ యావత్తూ తుపాను పొంగిన వముద్రం వలె ఉప్పొంగి పోతుంటే దాట్లో ఆ నిలిడ వరంగంలో జూలీ యెంత! జూలీ అనురాగం యెంత! జూలీ ఒక చిన్న బుడగ ఒకనిటి బిందువు హృదయ హృదయంలో కళాధరుడు గానావతరంగమై కదలిపోతుంటే జూలీ ఒడ్డున నుంచుని వెళా వెళా పోతున్న నిటి ప్రవాహాలు చెట్టు జూలీ, జాబులువులు దాని అందుకోవాలని ఆరాట పడుతుంటే అది అందుకోలేనంత ఎత్తున ఎగిరే గాలి ఓడమీద అంత ఉన్నత మైన కీర్తి స్తంభం మీద— జాను.... అవ్వుడు.... ఆ కీర్తి స్తంభం కింద జూలీ నిలబడి 'కళాధరా దిగిరావా! కేను ఈ స్తంభం కింద కేలువునై నిలబడి ఉంటేదా! మనమిద్దరమూ బాల్యంలో ఎంతవన్ని హితంగా ఉన్నాము జ్ఞాపకం తెచ్చుకో, ఇంత విశ్వ విస్తృత రూపాన్ని చూపించి నన్ను భయపెట్టకోకు, నేనెంత! నా ఉనికి ఎంత! అదంతా బాలాల్యం భావల్యం, నన్ను క్షమించు కంఠు క్షమించు, నిన్ను సరకు తేయకుండా పోయే ఈ ప్రపంచ కల్లో జారిన్ని క్షమించు. ఇంతకీ రికల్పద్రుమం, క్రింద కళాధరా! దీని భాయలైన నా నన్ను కూర్చో నివ్వు,...."కళాధరుడు గంధర్వ లోక కళాధరుడు; కళాధరుడు దివినుండి భువికి దిగివచ్చిన అమృతగానమూర్తి; కళాధరుడు కళాధరుడే!....

ఆ విపుల జయధ్వానాల మాటున ఓహో! జూలీ ఎంత! జూలీ ఏలువు ఎంత! జూలీమీద రాగం! ఎంత ఇప్పటి జూలీకి అప్పటి జూలీకి ఎంత తేడా! ఇప్పుడు ఈ జూలీ నా కంటే ఎంత పెద్ద ది! నేను అందుకోవలానికి ఈ జూలీ చూపులు ఎంత పెద్దవి. జూలీ పేర్కిమ! ఆకాశం ఎత్తున ఉన్న జూలీ పేర్కిమ నాకు అందదని అనుకా గం, అందని అంగీకారం పద్దు.... పద్దు.... ఈ మేడిపురంలో ఉంటే ఇవన్నీ చెప్పుకుంటా? ఈ జూలీ ప్రపంచం నాకు పిండ్రా పద్దు. ఈ మేడిపురం నాకు పద్దు గ్రామ్. నా ఉనికిని చిన్నది చేసే మేడిపురం నాకు పద్దు. వెళ్ళి పోతా మ. తంజావూరు వెళ్ళిపోతాను ఒక్క జూలీకే పోయి జూలీతో పాటు నా పాటనివినిముగ్ధులై ఈ జన వందోహాన్ని హాలా ఆశ్చర్య పరుచుదాంలో ముంచి నేను వెళతాను. తప్పకుండా వెళతాను.

దగ్గరలోపగట్టు మీద కొడ్డిలోకి ప్రవేశం పోకన్న కళాధరుని చూపు జూలీ మేద ఆ ప్రయత్నంగా పాలింది. అంతను మీద రెండు కిటికీల తలుపులు తెరవబడి ఉన్నై. అక్కడ ఎవరూలేరు ఎక్కడైనా జూలీ కనపడు తుందన్న భయంతో తలాయ వంచు కొని వస్తున్నాడు కళాధరుడు కొత్తగా కనపడకున్నా జాగోరు కనిపించి పించడం లేదే! ఓహో! ఎంతదూరంలో ఉంది ఈ బండి, వాళ్ళందరూ తిరిగి పోయారా! అయితే చాలు ఒ గార్డూ ఎర్రజెండా ఊపు- ఇక ఈ బండిని ఆపు జంకా ఊగిగింది బండి ఆగింది. తంజావూరు స్టేషన్లో కళాధరుడు దిగిపోయాడు

(ఇంకావుంది)

వ్యధిత హృదయాలు

(శివ పేజీ తరువాయి)

బయట గదిలో కూర్చోబెట్టు.

ధనియా.—రోగిగారండి డాక్టరు గారే పిలిపించారంటున్నారండి.

శారద.—(ఆశ్చర్యంగా) బాబ్నాగారే పిలిపించారా! పే రేమిచెప్పాడు?

ధనియా:—పేరా.... పేరు 'శాంత్' అంటున్నారమ్మా.

శారద:—(ఆలోచిస్తూ) చంద్రశాంత్ కాదుగదా?

ధనియా:—అవునమ్మా! సరిగా అదే పేరు.

శారద:—అయి చేవిలబడి నా మొహం ఏం చూస్తావు? వెళ్ళి ఇక్కడికే తీసుకురా.

(ధనియా వెళ్తుంది)

శ్రీధర్:— మీకు ఇంతకుముందే తెలుసా?

శారద:— పేరుమాత్రం తెలుసు

శ్రీధర్ — ఎట్లా?

శారద:— చూడండి ఇప్పుడే తెలుస్తుంది.

(చంద్రశాంత్ ప్రవేశం)

చంద్రశాంత్:— నమస్తే.

శారద:— నమస్తే బాబ్నగారు ఇంట్లో లేరు కొంచెం సేపట్లో వస్తారు. కూర్చోండి

శ్రీధర్:—మీది తిరువూరేనా? ఇంతకుముందెక్కడా చూసినట్టు లేదే!

చంద్ర:— మా తిరువూరు కాదండి కొంతగా వచ్చాను.

శ్రీధర్:— ఏం చేస్తున్నారు?

చంద్ర:— ప్రొఫెసర్ పుంటాను.

శ్రీధర్:— అది సరేనండి ఏం పని చేస్తారు?

చంద్ర:— అదికూడా వచ్చేనండి.

శారద:— బయటకు మీరు రచయితలా కనపడరే!

చంద్ర:— మానిన గడ్డం, రేగిన జుట్టు, చిరిగిన చొక్కా లేవనా?

శారద:— నవ్వుతూ ఊరు

శ్రీధర్:— ఏమైనా కానీండి. మీరు చాలా బాగా మాట్లాడతారని.

* * *

(రామానంద్ ప్రవేశం)

రామా:— అమ్మా శారదా,

శారద:.... చూడు నాన్నా ఎవరెవరొచ్చారో ఈయన శ్రీధర్ ఈయన....

రామా:— మీరు....

చంద్ర:— నేను చక్రవర్తాంతను మీ ఉత్తరం నిన్న పాయంత్రం అందింది.

రామా:— పంతోషం నాయనా, శారద నీ కథలగురించి నాకివులు కొరికే సిందనుకో. నేనుకూడ రెండు, మూడు చదివాను. నీలాంటి ప్రతిభకల యువకులు మన దేశానికి చాలామంది కావాలి.

చంద్ర:— మిమ్మల్ని కలుసుకున్నందుకు చాలా సంతోషం కలిగిందండి ఆవేశం అనుభవం దగ్గరికి కేరాలి అప్పుడే దానికి ఒక విధమైన కంట్రోలు వస్తుంది. మీరు కాలుగుమాటలూ చెప్పి ఉత్సాహం కలిగించారు, ఇటువంటప్పుడే నా పనికి బలం చేకూరుతుంది, రచయితకు యిదే అవసరం అందరూ మీ లాంటి నిర్మల హృదయం లుండరు చాలామంది కొత్త రచయితలను విరుత్సాహ పరుస్తారు.

రామా:— అది మంచిపద్ధతికాదు నాయనా దానికేం గాని ఇతనెవరో తెలుసా. నా స్నేహితుడి కొడుకు శ్రీధర్.

చంద్ర:— మా పరిచయాలన్నీ జరిగి నాయండీ!

శారద:— ద్వంద్వయుద్ధ మవుతూ అవుతూ తప్పింది నాన్నా.

రామా:— మంచి పనయిందమ్మా. నేను మధ్యలో వచ్చాను. (చంద్రశాంత్‌తో) చూడు నాయనా. శారద నా ఏకైక పుత్రిక, రెండేళ్ళప్పుడు తల్లి చనిపోయింది అప్పటినుండి తల్లి, తండ్రి కూడా నేనే.

చంద్ర:— వన్నెందుకు పిలిపించారో చెప్పలేదు.

రామా:— పనిలేకుండా ఎవరూ ఎవరినీ పిలిపించరా? అందరూ స్వార్థాన్ని చూస్తారా?

చంద్ర:— అది కాదనుకోండి

రామా:— కళాకారుల్ని కలిస్తే ఒక విధమయిన పంతోషం కలుగుతుంది నాయనా.

చంద్ర:— మీ అనుగ్రహాన్ని నా అదృష్టంగా భావిస్తాను.

రామా:— మీరు కూర్చునిమాట్లాడుకోండి నాకు కొంచెం పనుంది, వస్తాను (వెళ్తాడు)

* * *

(రామానంద్ చంద్రశాంత్ మాట్లాడుకుంటూ వుంటారు)

రామా:— మీ కుటుంబ మెందరు నాయనా?

చంద్ర:— అమ్మ, నాన్నగారు, ఒక చెల్లి.

రామా:— చెల్లి చెన్నెళ్ళు?

చంద్ర:— పెళ్ళిడు వచ్చిందండి.

రామా:—నాధ్యత తక్కువలేదన్న మాట మరి ఉద్యోగం చెయ్యటంలా?

చంద్ర:—స్వతంత్రంగా సాహిత్య సేవచేస్తూ జీవి చాలని నా కోరికండి

రామా:—మీ నాన్నగారిది ఇష్ట మేనా?

చంద్ర: పోలీసు డిపార్టు మెంట్‌లో ఉద్యోగం చెయ్యమని ఆయన ఉద్దేశం

రామా:—మీ?

చంద్ర:—అధికారం శాతులోవుంటుందని

రామా:— మీ అమ్మగారి ఉద్దేశం

చంద్ర:—వరైనా గవర్నమెంట్ ఉద్యోగం చెయ్యమని.

రామా:—ఉద్యోగం చెయ్యకుండా గడిచేటంత రచనలమీద వస్తుందా?

చంద్ర:—ఒక్కొక్కప్పుడు అవలేమి రాదండి

రామా:—పేపేమైనా పహాయంచేస్తే స్వీకరిస్తారా?

చంద్ర:—ఏరూపంలో?

రామా:—నేను ఇప్పటినీ వయస్సులో ఉన్నంతవుట్టే విషయం ఆ విషయానికి సరళారూప మిద్దామని కోరిక. నేనా రచయితను కాను, దీనికిని సహాయాన్ని కాంక్షిస్తున్నాను

చంద్ర:—నాకు మీ కోర్కె తీర్చటం పంతోషమే కాని దీనిలో యిచ్చి పుచ్చుకొనే పనుమ్యేలేదు.

(శారద ప్రవేశం)

శారద:—నాన్నా!

రామా:—(నెమ్మదిగా) శారద వస్తోంది. ఈ విషయం ఇంతటితో ఆపుదాం.

చంద్ర:—ఇక నాకు సెలవిస్తారా! తరవాత కలుస్తాను.

శారద:—ఇప్పుడేకాదు, నాన్నగారితో మాట్లాడి వెళ్ళి పోదామనుకున్నారా? మీ కథలను గురించి అడగవలసిన విషయాలెన్నో వున్నాయి. నా సందేహాలు తీర్చాలి

రామా:—మీరు మాట్లాడుతూ వుండండి (ధనియాను పిలుస్తూ) ధనియా.

ధనియా:—(లోపలినుండి) వస్తున్నా బాబూ.

రామా:—నా పైపు శుభ్రం చేసి రైవరుతో కారు బయట పెట్టమని చెప్పు (వెళ్తాడు.)

ధనియా:—అట్లాగేనండీ (వెళ్తుంది)

శారద:—ప్రపంచంలో అన్నిటికంటే ఉత్కృష్టమైన వస్తువు మీ దృష్టిలో ఏది?

చంద్ర:—కళాకారుడు.

శారద:—అంటే?

చంద్ర:— ఒక గుడ్డివాడు వేణువు వాయించటం, రాజుగారి రథం పక్కనుండే వెళ్ళటం ఒక్కసారే జరిగితేగుడ్డివాడి వేణువునే నేను వింటానుగాని రాజుగారి వైభవాన్ని నేత్రమైన రథాన్ని కన్నెత్తి నా చూడను.

శారద:—కళాకారుడిని ఇంత గొప్పగా మీరు ఎందుకు భావిస్తున్నారు?

చంద్ర:—అతడు భగవంతుడిలాగా సృష్టికర్త కావటంవల్ల

శారద:—మిగతా వారికంటే అతని గొప్పతనం దేనిలో వుంది?

చంద్ర:—మిగతా వారంతా కలలోన్ని అభాగతిని వ్యష్టిస్తారు కాని ప్రేమ యొక్క సందేశాన్నిస్తూ తిరిగేది కళాకారుడొక్కడే

(అకస్మాత్తుగా శ్రీధర్ ప్రవేశం)

శ్రీధర్:—నేను కూడా మీ చర్చలో పాల్గొనవచ్చునా?

చంద్ర:—రండి శ్రీధర్ గారూ మేము చాలా సిరతమైన చర్చ సాగిస్తున్నాం మీకు దీనివల్ల ఆనందం కలుగుతుందని నేను అనుకోను.

శ్రీధర్:(కూర్చుంటూ) నేను ఇంత వరకు చాలానవలలు చదివాను కాని ప్రేమ లేఖమీద ఇంతవరకూ తెలియలేదు (శారదతో) మీకేమీ అభ్యంతరం లేకపోతే మన రచయిత గారిని దీనిని గురించి అడగనా?

శారద:—చంద్రశాంత్‌గారు ఇవాలివ్వాలనుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు

చంద్ర:—ఇవాలివ్వటానికి నాకూ అభ్యంతరం లేదు.

శ్రీధర్:—ప్రేమలో మీకు నమ్మకముందా?

చంద్ర:—ఊ.

శ్రీధర్:—'ప్రేమ' అని దేనిని అంటారు?

చంద్ర:—స్థిరత్వంతో కూడిన ఆకర్షణని ప్రేమంటారు?

శ్రీధర్:—కొందరియందు ఆకర్షణ ఎందుకు కలుగుతుందో చెప్పగలరా?

చంద్ర:—కొంత పూర్వ జన్మ సంస్కారంవల్ల కొంత తల్లి దండ్రుల నుండి మనకు వచ్చిన సంస్కారంవల్ల, కొంత వాతావరణ ప్రభావంవల్ల, కొంత మన చదువువల్ల కలిగిన జ్ఞానం వల్ల మన మనస్సులో ఒక అందమైన వ్యక్తి యొక్క చిత్రం ఏర్పడుతుంది అ....

శారద:— ఆగిపోయారేం?

చంద్ర:— నా మాటలు మీకు బోరింగుగా లేవుగదా?

శారద:— లేదు జ్ఞాపోపార్జన పవిత్రమైంది. మీరు చెప్పండి.

చంద్ర:—ఒక వస్తువుయొక్క అంతఃసౌందర్యాన్ని చూసినప్పుడు ఆ వస్తువు యందు కలిగిన ఆకర్షణలోనే స్థిరత్వముంటుంది. దీనినే 'ప్రేమ' అంటారు.

శ్రీధర్:— అయితే జీవితంలో కేవలం ఒక్కరినే ప్రేమించటం సంభవమని మీ ఉద్దేశ్యమై వుండవచ్చు.

చంద్ర:— అవును.

శ్రీధర్:— కాని నేను ఒప్పుకోను. ఒక్కరికంటె ఎక్కువమందిని ప్రేమించటం సాధ్యమని నా నమ్మకం. ఈ విషయం గురించి మరెప్పుడైనా తీరికగా చర్చిద్దాం.

చంద్ర:— అట్లాగే. మీ కెప్పుడు వీలయితే అప్పుడే చర్చిద్దాం.

* * *

(చంద్రశాంత్, రామానంద్ కూర్చుని మాట్లాడుకుంటూ వుంటారు)

రామా:— చాలాసేపం ప్రొందటి విషయం. ఆగ్రాలో ఒక పెద్ద గవర్నమెంటు ఆఫీసరు ఉండేవారు ఆయనకు ఒక అందమైన కూతురు వుండేది.

చంద్ర:— పేరు?

రామా:— మంచాకిని, అందరూ 'మంచా' అని పిలిచేవారు. ఆయన తన బంగళాలో ఒక గదిలో కోకిల అనే ఒక స్టూడెంటును ఉండనిచ్చేవారు. అతను చదువుకునే వాడు చాలా తెలివైనవాడు మొదట్లో మందాకిని అప్పుడప్పుడు అతనికి కనిపించేది కాని కొద్దిరోజుల తరువాత ఆమె కనుపించకపోతే అతనికి ఏమీ తోచేదికాదు కనీసం పుస్తకమైనా ముట్టబుద్ధి పుట్టేదికాదు.

చంద్ర:— తరవాత.

రామా:— ఆ అమ్మాయికి చదువు చెప్పటానికి ఒక ట్యూటరీ వచ్చేవాడు. కాని అతని ప్రవర్తన వచ్చకపోవటంవల్ల మానిపించివేశారు

(శారద ప్రవేశం)

శారద:—నాన్నా టీ తీసుకురానా!

రామా:— ఓహ్ శారద వస్తోంది (శారదతో) తీసుకురామ్మా ఇదుగో చంద్రశాంత్ కూడా ఉన్నాడు ఈయన కూడా.

శారద:— ఇప్పుడే తెస్తానాన్నా (వెళ్తుంది)

చంద్ర:— అంతరవాతేమయింది?

రామా:— ఒక రోజు పొయంత్రం కోకిల తన గదిగుమ్మంలో నిలబడి వున్నాడు అంతలో ఆ అమ్మాయి అతని కెదురుగా వచ్చింది. అతని నోటివెంట మాటలు రాలేదు 'మీరు....' అని మాత్రం అనగలిగాడు 'ఆ, నేను....' అని వచానిచ్చింది. అదే వారిద్దరి ప్రథమ పరిచయం.

చంద్ర:— తరవాత

రామా:—తరవాత ఒకరోజు మందాకిని అతని గదికి వచ్చింది వస్తూనే 'మీరు ఒక్కొక్క చొక్కా వారరోజులకంటే తక్కువ తొడగరా' అంది

'ఒకవేళ తొడితే' అన్నాడతను.

'సంతోషిస్తాను' అంటూ ఒక కవరు అతని చేతికిచ్చింది

'ఇందులో ఏముంది?'

'ఇందులో డబ్బుంది ఇది నా స్వంతం, దీనితో మంచి బట్టలు కుట్టించుకోండి' అంది

చంద్ర:— అతను డబ్బు తీసుకోలేదా?

రామా:— వద్దనలేక పోయాడు.

చంద్ర:— తరవాత

రామా:— కొద్దిరోజుల తరవాత మందాకిని వివాహమైంది.

చంద్ర:— కోకిల్ తో చేశారా?

రామా:—కాదు ఒక ధనవంతునితో.

చంద్ర:— ఆమె తండ్రిదగ్గర తన ప్రేమను వెల్లడించలేదా?

రామా:— వెల్లడించింది. కాని విషయం చెప్పలేదు? వైగా ఆమె తండ్రి కోపంతో మండిపోతూ 'ఒక వారం రోజులలో ఇతను గది ఖాళీ చేయకపోతే మూట్ చేసేస్తా' అన్నాడు.

చంద్ర:— తరవాత ఆమె ఏమైంది?

రామా:— తెలియదు

చంద్ర:— కోకిల్ ఏమయ్యాడు?

రామా:— దరిద్రంతో కుస్తీపట్టాడు

చంద్ర:— తరువాత నా శిష్యుడు ఎప్పుడైనా కలుసుకున్నారా?

రామా:— లేదు.

శారద:—టీ రెడి నాన్నా కాని యిప్పుడా చంద్రశాంత్ గారికిలేదు.

రామా:—ఏం?

శారద:—ఈ రోజు ఉదయంనుంచి అయన మీతోనే మాట్లాడుతూ కూర్చున్నారు. నాతో ఒక్క మాటైనా మాట్లాడలేదు.

రామా:—కేవమ్మా నీ తో మాట్లాడతాడు. అవసరమైన విషయాన్ని గురించి మాట్లాడుతున్నాం. మాట్లాడుతూ వుండండి నాకు కొంచెం పనుంది బయటకు వెళ్లాలి (వెళ్తాడు.)

శారద:— మీ రేమీ అనుకోకపోతే జీవితంలో మీరేమి సాధించాలనుకున్నారో తెలియ చేస్తారా?

చంద్ర:—చదువుకొని రోజుల్లో పెద్ద రచయిత కావాలని కోర్కె ఉండేది.

శారద:—చాలా మంచి కోరిక దీని వెనకు అడ్డగలరు?

చంద్ర:—సాధనా పథంలో చాలా అడ్డంకులుంటాయి శారద. రచయిత కూడా ప్రపంచంలోని కోటాను కోట్ల ప్రాణులలో ఒక ప్రాణి అతడు ప్రాయటానికి ప్రేరణ అవసరమూ పొందలేడు. తిలావాద్దామనుకున్నప్పుడుపరోపనులు అడ్డం వస్తాయి తన పొట్ట పోషించుకోవాలి. తనమీద ఆధారపడి పున్న వాళ్ళను పోషించాలి. దానికి ఉద్యోగం చెయ్యాలి. ఉద్యోగం చేశాక రాద్దామనుకుంటే అతనికి దొరికే అవకాశం తక్కువ ఓపికవలే వుండదు.

శారద,—అంటే అతనికి ఆర్థికమైన ఇబ్బందులుండ గూడదంటారు.

చంద్ర:—అవును.

శారద:—మీకి కష్టాలే లేకపోతే హాయిగా గ్రామకుంటావంటారు.

చంద్ర:—నాని అదెట్లా సంభవం?

శారద:—మీ కెక్కడైనా పనాయం అభించిందమకోండి.

చంద్ర:—నేను ఊరికే డబ్బుతీసుకోను.

శారద: — దానమెవరిస్తున్నారు. స్వంత డబ్బు ఖర్చు పెట్టటం కూడా యిష్టంలేదా?

చంద్ర:—అంతడబ్బు ఎక్కడనుంచి వస్తుంది?

శారద:—(నవ్వుతూ) ఇది కూడా ఒక కల్పనే అనుకోండి.

* * *

(రామానంద్, ధనియా మాట్లాడుకుంటూ వుంటారు.

రామా:— ధనియా. శారద మనవిలువు.

ధనియా:— అట్లాగే నా బాబూ. (వెళ్తుంది)

(కొంచెం సేపట్లో శారదతో సహా ధనియా ప్రవేశం)

రామా:— రామ్మా! ఇవ్వాళ ఒక ముఖ్యమైన విషయంగురించి నీతో మాట్లాడాలి మీ అమ్మే గనుక ప్రతికి వుంటే ఈ విషయం నేను అడగవలసి వచ్చేదికాదు.

శారద:— దేనిని గురించి నాన్నా?

రామా:— నీ వివాహం గురించి నమ్మ నాలోచనంతా పూర్వపు రోజుల్లో ఈ విషయం గురించి తల్లి దండ్రులు పిల్లల్ని ఆడిగే అవసరమే ఉండేది. వాడు మంగలి పెళ్లి పెళ్ళి కొడుకును చూసొస్తే వివాహాలు నిశ్చయమైపోయిన రోజులున్నాయి యిప్పటి యువతులంతా తమ హక్కుల కోసం పోరాటం సాగించటం మొదలుపెట్టారు దానికేం గాని చూడమ్మా శారదా. శ్రీధర్ చదువుకున్నవాడు. తెలివైనవాడు. డబ్బు కేమీ లోటులేదు. అన్ని విధాలా నాకు నచ్చాడమ్మా, ఆలోచించి నీ ఉద్దేశం ఏమిటో చెప్పమ్మా

శారద:— డబ్బుకలవాళ్ళు డబ్బుకల వాళ్ళనే చేసుకోవాలా నాన్నా? డబ్బుకల అమ్మాయిలు పీడించి ఆడపిల్లలను. డబ్బుకల అమ్మాయిలు పీడయువకులను చేసుకుంటే సంఘం కూడా కొంతబాగుపడుతుందిగా!

రామా:— అదీ నిజమేనమకో. కాని కయ్యానికీ, వియ్యానికీ జోడి కావాలమ్మా. ప్రతి తల్లి - తండ్రి తమ సంతానం పెద్ద కుటుంబంలోకి వెళ్ళి సుఖపడాలనుకోవటం సహజం.

శారద:— (నిట్టూర్పు విడుస్తూ) అయితే నీ యిష్టం నాన్నా (వెళ్ళిపోతుంది.)

రామా:— అమ్మాయికి ఈసంబంధం ఇష్టమేనంటావా ధనియా?

ధనియా:— నాకెట్లా తెలుస్తుంది బాబూ అయినా అమ్మాయి గారు ఈ విషయంలో పంతోషంగా వున్నట్టులేదు.

రామా:— అట్లాగే వుంటుందిలే. మన్నెళ్ళు

(రామానంద్ శారద)

రామా:— నీ పెళ్ళికి అంతా వచ్చారు, కాని చంద్రశాంత్ ఒక్కడే కాలేదమ్మా. ధనియాను పంపించాను కూడ మ.

శారద:—అయన రచయిత నాన్నా పరచనలో నోనిమగ్నమైపోయుంటారు

(ధనియా ప్రవేశం)

రామా:— చంద్రశాంత్ కలిశాడా ధనియా?

ధనియా:— ఆ యన లేరండి నిన్నటి రాత్రే ఊరికి వెళ్ళి పోయారట, ఈ పుస్తకాన్ని మీ కు పంపించమని వెళ్ళారట (పుస్తకం యిస్తుంది)

రామా:— అరే! చాలా తొందరగా పూర్తి చేశాడు నవల చదువమ్మా శారదా.

శారద:— పేరు "రెండు పుష్పాలు" మీకే అంకితం చేశాడు నాన్నా.

రామా:— చాలా మంచివాడమ్మా

శారద:— చిన్న ఉపోద్ఘాతంకూడా వుంది. ఈ నవలయొక్క కథావస్తువుకు ఆధారం ఒక యదార్థమైన సంఘటన. ఈ విషయం ఒక గంభీరమైన వజ్రమని సంపర్కంవల్ల తెలిసింది. చాలా శాలం క్రిందట ఒక ఊరిలో ఇద్దరు యువతీ యువకులు ప్రేమించుకున్నారు ఆ యువకుడు బీదవాడు. యువతి ధనవంతుల కుటుంబానికి చెందినదవటంవల్ల వంశ ప్రతిష్ట పేరుతో ఆ యువతి తండ్రి ఆమె యిష్టానికి విరుద్ధంగా ఒక ధనవంతునికిచ్చి పెళ్ళి జరిపించివేశాడు.

రామా:— చక్కగా వ్రాశాడమ్మా ఉపోద్ఘాతం అయిపోయిందా?

శారద:— ఇంకా వుంది నాన్నా.

రామా:— చదువమ్మా. ఈ పుస్తకాన్ని చక్కగా ప్రింటు చేయించాలి.

శారద:— "ఈ కథ ఇంతటితో పూర్తికాలేదు. అవమానం పొందిన ఆ యువకుడు కష్టపడి చదివి డాక్టరయ్యాడు చాలా డబ్బు సంపాదించాడు వెళ్ళి చేసుకున్నాడు. అతనికి ఒక కూతురు పుట్టింది. అతని కూతురు కూడా డబ్బు తప్ప అన్ని సుగుణాలు వున్న ఒక యువకుని ప్రేమించింది. అతనినే వివాహమాడాలని కలలు కంది, కాని స్వయంగా బీద వాడవటంవల్ల అవమానించబడి మన సారా ప్రేమించిన యువతిని పొందలేక పోయిన అతడు తనలోనే ఎంతో నిర్గతతో పువ్వును నలిపివేసినట్లు కూతురు కోర్కెలను నలిపివేసి ఆమె కోర్కెకు విరుద్ధంగా ఒక ధనవంతునికిచ్చి పెళ్ళి చేశాడు

రామా:— ఆపుశారదా ఆపు నేను వినలేను ఇంక నేను వినలేను....

శారద:— ఉపోద్ఘాతం పూర్తయిపోయి దివాన్న. శారద కన్నీళ్ళు కార్చుతూవుండగా పుస్తకం ఆమెచేతిలో నుండి జారి క్రిందపడిపోయింది).

తీరనికోరిక

(శివ పేజీ తరువాయి)

వ్యంజా విషాదంతో నిండిపోయింది. ఆకారణం తెలుసుకోవాలా విజయా?" వ్యథాభరిత కంఠంతో అన్నాడు విశ్వం.

విజయ చెప్పడం ప్రారంభించింది "అప్పటికి నాకు పదహారో సంవత్సరాలు నిండిందో తరగతి చదువుకున్నాను. మా అన్నయ్య మద్రాసులో ఒక పంచదార ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసేవాడు, నెలకు ఎనభై రూపాయలు పంపేవాడు నాన్న మాత్రం చిన్నప్పుడే పోయాడు. అన్నయ్య పంపించే ఆ ఎనభై రూపాయలే, నేను మాచెల్లాయి, తమ్ముడు ముగురి చదువులకు ఇంటి ఖర్చులకు సరిపోయేవి.

ఆ సంవత్సరమే అన్నయ్య వివాహం చేయాలని నిశ్చయించాము. అన్నయ్య సెలవుల్లో యింటికి వచ్చినప్పుడు అమ్మ అన్నయ్యతో ఆ విషయం ప్రస్తావించేది అన్నయ్య అందుకు అంగీకరించాడు. సంబంధం నిశ్చయం చేయమన్నాడు. అన్నయ్య వెళ్ళిపోయిన తర్వాత అమ్మ ఒక సంబంధం నిశ్చయం చేసింది. అన్నయ్య వెళ్ళవలసిరోజుందని అమ్మ ఎంతో సంబర పడింది. అన్నయ్య వెళ్ళి ఇంకో వారం రోజులుంది. అన్నయ్య వాళ్ళకి పండుగవాడు రాబోతున్నాడని ఉత్తరంతోబాటు మా అందరికీ గుర్తులు, పుస్తకాలు పంపాడు.

వివాహం దగ్గర పడుతున్న కొద్దీ నా పతోపాలకు పట్టపగ్గాలులేక పోతున్నాయి.

ఆ మరుసటి రోజు పొద్దుపోయాక రాత్రి నా విధవపట్టలేదు. అన్నయ్య రాబోతున్నాడనే పరవశంలో.

తెల్లవారింది. అన్నయ్య గురించి ఎదురుచూడటంలో కూర్చొనబట్టు. ధనియా.—రోగిగారండి డాక్టరు గారే పిలిపించారంటున్నారండి.

శారద.—(ఆశ్చర్యంగా) బాబ్నాగారే పిలిపించారా! పే రేమిచెప్పాడు?

ధనియా:—పేరా.... పేరు 'శాంత్' అంటున్నారమ్మా.

శారద:—(ఆలోచిస్తూ) చంద్రశాంత్ కాదుగదా?

ధనియా:—అవునమ్మా! సరిగా అదే పేరు.

శారద:—అయి చేవిలబడి నా మొహం ఏం చూస్తావు? వెళ్ళి ఇక్కడికే తీసుకురా.

(ధనియా వెళ్తుంది)

శ్రీధర్:— మీకు ఇంతకుముందే తెలుసా?

శారద:— పేరుమాత్రం తెలుసు

శ్రీధర్ — ఎట్లా?

శారద:— చూడండి ఇప్పుడే తెలుస్తుంది.

(చంద్రశాంత్ ప్రవేశం)

చంద్రశాంత్:— నమస్తే.

శారద:— నమస్తే బాబ్నగారు ఇంట్లో లేరు కొంచెంసేపట్లో వస్తారు. కూర్చోండి

శ్రీధర్:—మీది తిరువూరేనా? ఇంతకుముందెక్కడా చూసినట్టు లేదే!

చంద్ర:— మా తిరువూరు కాదండి కొంతగా వచ్చాను.

శ్రీధర్:— ఏం చేస్తున్నారు?

చంద్ర:— ప్రొఫెసర్ పుంటాను.

శ్రీధర్:— అది సరేనండి ఏం పని చేస్తారు?

చంద్ర:— అదికూడా వచ్చేనండి.

శారద:— బయటకు మీరు రచయితలా కనపడరే!

చంద్ర:— మానిన గడ్డం, రేగిన జుట్టు, చిరిగిన చొక్కా లేవనా?

శారద:— నవ్వుతూ ఊరు

శ్రీధర్:— ఏమైనా కానీండి. మీరు చాలా బాగా మాట్లాడతారని.

* * *

(రామానంద్ ప్రవేశం)

రామా:— అమ్మా శారదా,

శారద:.... చూడు నాన్నా ఎవరెవరొచ్చారో ఈయన శ్రీధర్ ఈయన....

రామా:— మీరు....

చంద్ర:— నేను చక్రవర్తాంతను మీ ఉత్తరం నిన్న పాయంత్రం అందింది.

రామా:— పంతోషం నాయనా, శారద నీ కథలగురించి నాకివులు కొరికే సిందనుకో. నేనుకూడ రెండు, మూడు చదివాను. నీలాంటి ప్రతిభకల యువకులు మన దేశానికి చాలామంది కావాలి.

చంద్ర:— మిమ్మల్ని కలుసుకున్నందుకు చాలా పంతోషం కలిగిందండి ఆవేశం అనుభవం దగ్గరికి కేరాలి అప్పుడే దానికి ఒక విధమైన కంట్రోలు వస్తుంది. మీరు కాలుగుమాటలూ చెప్పి ఉత్సాహం కలిగించారు, ఇటువంటప్పుడే నా పనికి బలం చేకూరుతుంది, రచయితకు యిదే అవసరం అందరూ మీ లాంటి నిర్మల హృదయం లుండరు చాలామంది కొత్త రచయితలను విరుత్సాహ పరుస్తారు.

రామా:— అది మంచిపద్ధతికాదు నాయనా దానికేం గాని ఇతనెవరో తెలుసా. నా స్నేహితుడి కొడుకు శ్రీధర్.

చంద్ర:— మా పరిచయాలన్నీ జరిగి నాయండీ!

శారద:— ద్వంద్వయుద్ధ మవుతూ అవుతూ తప్పింది నాన్నా.

రామా:— మంచి పనయిందమ్మా. నేను మధ్యలో వచ్చాను. (చంద్రశాంత్‌తో) చూడు నాయనా. శారద నా ఏకైక పుత్రిక, రెండేళ్ళప్పుడు తల్లి చనిపోయింది అప్పటినుండి తల్లి, తండ్రి కూడా నేనే.

చంద్ర:— వన్నెందుకు పిలిపించారో చెప్పలేదు.

రామా:— పనిలేకుండా ఎవరూ ఎవరినీ పిలిపించరా? అందరూ స్వార్థాన్ని చూస్తారా?

చంద్ర:— అది కాదనుకోండి

రామా:— కళాకారుల్ని కలిస్తే ఒక విధమయిన పంతోషం కలుగుతుంది నాయనా.

చంద్ర:— మీ అనుగ్రహాన్ని నా అదృష్టంగా భావిస్తాను.

రామా:— మీరు కూర్చునిమాట్లాడుకోండి నాకు కొంచెం పనుంది, వస్తాను (వెళ్తాడు)

* * *

(రామానంద్ చంద్రశాంత్ మాట్లాడుకుంటూ వుంటారు)

రామా:— మీ కుటుంబ మెందరు నాయనా?

చంద్ర:— అమ్మ, నాన్నగారు, ఒక చెల్లి.

రామా:— చెల్లి చెన్నెళ్ళు?

చంద్ర:— పెళ్ళిడు వచ్చిందండి.

రామా:—నాధ్యత తక్కువలేదన్న మాట మరి ఉద్యోగం చెయ్యటంలా?

చంద్ర:—స్వతంత్రంగా సాహిత్య సేవచేస్తూ జీవి చాలని నా కోరికండి

రామా:—మీ నాన్నగారిది ఇష్ట మేనా?

చంద్ర: పోలీసు డిపార్టు మెంట్‌లో ఉద్యోగం చెయ్యమని ఆయన ఉద్దేశం

రామా:—ఏం?

చంద్ర:—అధికారం శాతులోవుంటుందని

రామా:— మీ అమ్మగారి ఉద్దేశం

చంద్ర:—వరైనా గవర్నమెంట్ ఉద్యోగం చెయ్యమని.

రామా:—ఉద్యోగం చెయ్యకుండా గడిచేటంత రచనలమీద వస్తుందా?

చంద్ర:—ఒక్కొక్కప్పుడు అవలేమి రాదండి

రామా:—పేపేమైనా పహాయంచేస్తే స్వీకరిస్తారా?

చంద్ర:—ఏరూపంలో?

రామా:—నేను ఇప్పటినీ వయస్సులో ఉన్నంతవుట్టే విషయం ఆ విషయానికి సరళారూప మిద్దామని కోరిక. నేనా రచయితను కాను, దీనికిని సహాయాన్ని కాంక్షిస్తున్నాను

చంద్ర:—నాకు మీ కోర్కె తీర్చటం పంతోషమే కాని దీనిలో యిచ్చి పుచ్చుకొనే పనుమ్యేలేదు.

(శారద ప్రవేశం)

శారద:—నాన్నా!

రామా:—(నెమ్మదిగా) శారద వస్తోంది. ఈ